క్లుప్తంగా

రేపటి నుంచి కోటమైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

నిడమనూరు : మండలంలోని కోటమైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ ఆంజనేయులు, ఈఓ నవీన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19న సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజ, గణపతి పూజతో, చండీహోమంతో వేద పండితులు బ్రహ్మోత్సవాల ప్రారంభం, 20న బలిహరణ, నైవేద్య సమర్పణ, 21న అమ్మవారికి బోనాలు, దీపోత్సవంలో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

పది లీటర్ల సారా పట్టివేత

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని అంగోతు తండాకు చెందిన అంగోతు హంజ శుక్రవారం 10 లీటర్ల నాటు సారాను కొండమల్లేపల్లికి తరలిస్తుండగా పోలీసులు స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా అధికారి సంస్థ అధ్యక్షుడిగా జి. వేణు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తిగా పని చేస్తున్న కె.కవిత నల్లగొండ నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తిగా బదిలీ అయింది. ఆ స్థానంలో సికింద్రాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు, అడిషినల్ మెట్రోపాలిటిన్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జి. వేణు మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తిగా వచ్చి బాధ్యతలను స్వీకరించారు.

భాస్కర్‌రావును గెలిపించాలని ప్రచారం

అడవిదేవులపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ కోరారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెంతో పాటు తండాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామినాయక్, నాయకులు బిక్షంరెడ్డి, రాజునాయక్, హుస్సేన్, గోవింద్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, శివా నాయక్, సతీష్, అనిల్‌కుమార్ రెడ్డి తదితరులున్నారు.

పురుషోత్తమాచార్యకు సన్మానం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణానికి చెందిన జాతీయ చలనచిత్ర ఉత్తమ క్రిటిక్ అవార్డు గ్రహీత ఎం.పురుషోత్తమాచార్యను అఖిల భారత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొల్ల వేణు గోపాలరావు, పులిజాన యాదగిరిరావు, గంగరాజు శ్రీనివాసరావు, మోహన్‌రావు, ప్రసాద్, ఆనంద్, రంగాచార్యులు, పెన్నా జయప్రద తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మలగూడ, హౌజింగ్ బోర్డు, ఇస్లాంపుర, లైన్‌వాడ చౌరస్తా, జామమసీదు, అక్కచెల్మ, రహ్మన్‌బాగ్, తులసినగర్, పాట్టుగడ్డ, సిమెంట్ రోడ్డు, మునుగోడు రోడ్డు, పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

త్రిపురారం : మండల కేంద్రంలోని సాయి బాబా ఆశ్రమంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలధార భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థవంతంగా బోధించాలి

చిట్యాల : తరగతి గదిలో విద్యార్థులకు అర్థవంతంగా, అవగాహన చేసుకునేలా ఉపాధ్యాయులు బోధించాలని ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం అబ్జర్వర్ శేషు అన్నారు. చిట్యాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రణాళిక సోపానాలను వినియోగిస్తూ విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు త్వరగా అర్థం చేసుకుంటారన్నారు. విద్యార్థులను గ్రూపులుగా చేసి వర్క్ ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. వినడం, చదవడం, రాయడం వంటి అంశాలపై ఆసక్తి కలిగించేలా పాఠాలు బోధించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం కె.కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ, శ్రీనివాసులు, సీఆర్‌పీలు జాన్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో గ్రామీణ ప్రాంతాలు

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



వేములపల్లి : బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న భాస్కర్‌రావు



వేములపల్లి : భాస్కర్‌రావుకు హారతి ఇచ్చి తిలకం దిద్దుతున్న మహిళ



మిర్యాలగూడ : సుబ్బారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని జేత్యా తండా, సామ్యతండా, పచ్చారిగడ్డ, ఆదర్శనగర్, దొండవారిగూడెం, తక్కెళ్లపాడుతండా, కోడిబండ తండా, దుబ్బతండా తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేను కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, వారంతా ఆలోచించి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, నాయకులు మట్టపల్లి సైదులుయాదవ్, వెలిశెట్టి రామకృష్ణ, పాశం నర్సింహారెడ్డి, రంగారెడ్డి, సర్పంచ్‌లు సుజాతరమణ, జయమ్మ, సైదమ్మ, మాంజ్య, భిక్షం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

తన గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండలం నల్లమిట్టతండా, సారెగూడెం గ్రామాలకు చెందిన 70మంది గ్రామ సర్పంచ్ మెరావత్ సామ్య ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్ తండాకు సర్పంచ్ రాంచంద్రనాయక్, ఎంపీటీసీ ధనావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 80మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

అభివృద్ధికి అండగా నిలవండి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావుకు అండగా నిలిచి గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ కోరారు. శుక్రవారం పట్టణంలోని శరణ్య గ్రీన్‌హోమ్స్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.

ఇంటింటికి ప్రచారం నిర్వహించాలి

గ్రామస్థాయిలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపట్టాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

పల్లెల్లో ఎంతో అభివృద్ధి

వేములపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని పల్లెల్లో ఎంతో అభివృద్ధి సాధించాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మొల్కపట్నం, సల్కునూరు, మంగాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రగతి యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, యువతీ, యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వీధుల్లో బారులుదీరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లోని దేవాలయాల్లో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మవెంకటయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి. మాజీ ఎంపీపీ రవీనా, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి

హాలియా : మండలంలోని పలు గ్రామాలతో పాటు హాలియా మున్సిపాలిటీలో శుక్రవారం నాగుల చవితి సందర్భంగా మహిళలు పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు తెల్లవారు జాము నుంచే పలు ఆలయాల వద్ద ఉన్న పుట్ట వద్దకు వెళ్లి నాగదేవతకు పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న పుట్ట వద్దకు రెండో వార్డు కౌన్సిలర్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి వెళ్లి నాగదేవతకు పూజలు చేసి పుట్టలో పసుపు, కుంకమ సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, స్వాతి, లావణ్య, వసంత్ కుమార్, అమర్, ఉదయ్ ఉన్నారు.

నిడమనూరు: నాగుల చవితి సందర్భంగా శుక్రవారం మహిళలు మండల కేంద్రంలోని శివాలయంలో పూజలు చేశారు. శివాలయం వద్దన ఉన్న పుట్టలో పాలు పోసి నాగులను పూజించారు. మహిళలు ఉదయం నుంచే శివాలయానికి వచ్చి పూజలు చేశారు.



నవగ్రహాల వద్ద పూజలు చేస్తున్న కౌన్సిలర్ అనుపమ నరేందర్‌రెడ్డి, తదితర మహిళలు



హాలియా : పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

కాంగ్రెస్ స్పష్టమైన హామీ ఇవ్వాలి



మాట్లాడుతున్న ఉరిబండి శ్రీనివాస్ యాదవ్

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో గొర్రెలను పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కుర్మ యావులను లక్షాధికారిని చేస్తామని 2017 జూన్ 20న గజ్వేల్ జిల్లా కొండపాక గ్రామంలో గొర్రెల పంపిణీలో సీఎం కేసీఆర్ రెండేళ్లల్లో అందరికీ గొర్రెలను రెండు విడతలుగా పంపిణీ చేస్తామని చెప్పి ఏడేళ్ల అయినా మొదటి విడతలోనే చాలా వరకు పంపిణీ చేయకుండా మోసం చేయడం జరిగిందన్నారు. రెండో విడతలో గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పడంతో వేలాది మంది యాదవుల నుంచి డీడీ లను కట్టించుకోవడం జరిగిందన్నారు. జీఓ1016ను గొర్రెల పెంపకందారులకు అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో గొల్ల కుర్మల యాదవులను కేసీఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందన్నారు. గొర్రెలను పంపిణీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు కోటి యాదవ్, లెంకల నాగరాజు యాదవ్, చిట్లంకి సైదులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకొండ : ఈనెల 16న సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి డిస్కస్ త్రో ఈవెంట్‌లో దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్ తెలిపారు. అండర్–17విభాగంలో పూజ, అండర్–14విభాగంలో చరణ్‌లు డిస్కస్ త్రో ఈవెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి త్వరలో జరుగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, రామ్‌చందర్, నవీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ అభివృద్ధి



దప్పుకొడుతూ ప్రచారంలో పాల్గొన్న కేతావత్ లాలునాయక్

- దేవరకొండ బీజేపీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్

కొండమల్లేపల్లి : రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని దేవరకొండ బీజేపీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలోని కొల్ముంతలపహాడ్, రామునిగుండ్లతండా, బండమీదతండా, చెన్నారం, దంజిలాల్‌తండా, అంగోతుతండా, కొండమల్లేపల్లి, పచ్చర్లబావిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుందన్నారు. దేవరకొండ నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి శక్తిమేర కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, రాష్ట్ర నాయకులు నక్క వెంకటేశ్‌యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రానికి చెందిన పాతనబోయిన లక్ష్మమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పగడాల సైదులు శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడారు. సైదులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఇబ్బందులు వచ్చినా తన వంతు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సాయం చేయడంలోనే నిజమైన సంతోషం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట భాస్కర్, వనమాలు, రామాంజి, శ్రీను, రంగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పగడాల సైదులు

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు డీఏవీ విద్యార్థులు

నాగార్జునసాగర్ : స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్–14 బాలబాలికలు టేబుల్ టెన్నిస్ పోటీలో డీఏవీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఏ. చరణ్, సాత్విక, ఎం. స్వాతిలను ప్రధానోపాధ్యాయుడు పి. బల్జజార్, టీఎస్ జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్, ఎస్ఈ రఘురాం, సివిల్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి, పాఠశాల పీఈటీ సాయికృష్ణలు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు

జానారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

- బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్), హాలియా, త్రిపురారం : నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని ముప్పైదేళ్లు పరిపాలించి పదవులు అనుభవించిన జానారెడ్డి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్దబావితండా, శ్రీరాంపల్లి, అల్వాల, తెట్టకుంట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే అనుముల మండలంలోని కొట్టాల, చల్మారెడ్డిగూడెం, వెంకటేశ్వరనగర్, నాయుడుపాలెం, హజారిగూడెం, మాదారిగూడెం, పేరూర్, వీర్లగడ్డతండా, కొత్రివేనిగూడెం, పంగవానికుంటతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి భగత్ సతీమణి నోముల భవాని శుక్రవారం మండలంలోని కుంకుడు చెట్టు తండా, పానుగోతు తండాలలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

చందంపేట : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం చందంపేట మండలంలోని గాగిళ్లాపురం, చిత్రియాల, రేకులగడ్డ, రేకులవలయం, కంబాలపల్లి పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాట్లను జిల్లా సాధారణ పరిశీలకుడు ఆర్.కన్నన్, పోలీసు పరిశీలకులు వినీత్‌కన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వారి వెంట తహసీల్దార్ రాములు, సీఐ నరేశ్, ఎస్ఐ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందాలంటే తప్పనిసరిగా విద్యార్థుల హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న పెద్దవూర, వెలమగూడెం, పులిచర్ల, నాగార్జునసాగర్, చలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో యూడైస్ ఎఫ్ఆర్ఎస్‌లో నమోదైన విద్యార్థులను అటెండెన్స్‌లో చూపించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ మాడ్యుల్‌లో ఇచ్చిన ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి శేషు, హెచ్ఎంలు ఝాన్సీరాణి, హిమవంతరెడ్డి, సుదర్శన్, శైలజ, ఆర్పీలు దేవేందర్, నరేందర్, నర్సింహా పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

మిర్యాలగూడ అర్బన్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యాదగిరి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం అంటే ఎంటో అవి ఎలా జరుగుతాయి, అగ్ని ప్రమాదాలు ఎన్నిరకాలుగా ఉంటాయి అనే విషయాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో మెలగాలని, ఆ సమయంలో ఏ విధంగా తమను తాము రక్షించుకోవచ్చో వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ఆర్పాలో డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగరాజు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి విద్యా సేవారత్న పురస్కారం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న మామిడి లింగస్వామి జగతి ఆర్ట్స్ సంస్థ నుంచి విద్యా సేవా రత్న పురస్కారం పొందారు. చిల్డ్రన్స్ కల్చరల్ ఫీస్ట్ 2023ను పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించినందుకు లింగస్వామికి పురస్కారం అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ చేతుల మీదుగా లింగస్వామి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా లింగస్వామిని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్, అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ ఎన్.దీపిక, ఎన్.లవీందర్‌రెడ్డి, డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ టి.సైదులు, ఎస్.ప్రభాకర్, బి.రమ్య, లైబ్రేరియన్ డాక్టర్ ఏ.దుర్గా ప్రసాద్ తదితరులు అభినందించారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మత్రిగూడ : ఏపీజీవీబీ అందించే రుణ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని మత్రిగూడ బ్రాంచ్ మేనేజర్ సీహెచ్.తులసీరావు అన్నారు. బ్యాంకు అందించే పలు సేవలపై శుక్రవారం మండలంలోని రాంరెడ్డిపల్లిలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ గృహ రుణాలు 8.50 శాతం నుంచి ప్రారంభమై ప్రాసెసింగ్ ఫీజు సున్నా ఉంటుందని, మహిళా రుణ గ్రహీతలకు వడ్డీలో 0.05 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. వికాస్ ధనవృద్ధి డిపాజిట్‌లో భాగంగా సీనియర్ సిటిజన్లకు 8శాతం, సాధారణ పౌరులకు 7.50 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని, బంగారంపై రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీలో ప్రజా గొంతుకనవుతా



దామరచర్లలో ప్రచారం చేస్తున్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



దామరచర్లలో మాట్లాడుతున్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : తనకు ఓటు వేసి గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తే గొంతుకనవుతానని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, గోన్యాతండా, దూద్యాతండా, పెద్దతండా, కేజేఈఆర్ కాలనీ, కెతావత్‌తండా, దిలావర్‌పూర్, తూర్పుతండా, కల్లేపల్లి, గాంధీనగర్, నర్సాపురం, రాజగట్టు కరీం మజీద్, పెద్ద మసీద్, చిన్న మసీదు, షాబునగర్ మసీదుల ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. నయా నవాబు మాదిరిగా, దొరల గడీల పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వంపై అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందన్నారు. మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయలేని కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గ మొత్తాన్ని ఏ మేరకు ఉద్ధరిస్తాడో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గతంలో మైనార్టీలకు అండగా ఉంటూ కబరస్తాన్ కోసం అవంతీపురం వద్ద ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, నాయకులు పాపానాయక్, ఎర్రనాయక్, వినోద్‌నాయక్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, అంజాద్, వదూద్, అసఫ్అలీ, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : గ్రంథాలయాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. శుక్రవారం కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రోజూ పుస్తక పఠనం ద్వారా ఎంతో మేథో సంపత్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, అధ్యాపకులు కోటయ్య, లింగారెడ్డి, ప్రభాకర్, మకట్‌లాల్, పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి



నెల్లికల్లు లిఫ్టు శిలాఫలకం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పానుగోతు రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి నెల్లికల్లు లిఫ్టు శిలాఫలకం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికల్లు లిఫ్టు పేరుతో బీఆర్ఎస్ పార్టీ రెండు ఎన్నికల్లో ఓట్లు దండుకన్నారే తప్ప లిఫ్టు పూర్తి చేసింది లేదన్నారు. మోసపూరిత వాగ్దానాలను ఇవ్వడంలో కేసీఆర్ తరువాతే ఎరవైనా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు పాల్తి శంకర్, నాగేష్, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.